

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 3 ఆగస్టు 2025 7 పేజీలు






# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యాచరణ..

## - ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

### - ఆర్మూర్‌లో పార్టీ నాయకుల పాదయాత్ర - అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు

**సూర్య ఆర్మూర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యాచరణ రూపొందించినట్లు ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. ఆర్మూర్ నియోజక వర్గంలో పార్టీని సంస్థాగతంగా ప్రజల్లోకి వెళ్లేందుకు కీలక ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. రెండు రోజులపాటు జరిగే కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం ఆర్మూర్ పట్టణంలోని ఆలూరు బైపాస్ నుండి ప్రారంభమైన జన చైతన్య పాదయాత్ర పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా మామిడిపల్లి ఎక్స్ రోడ్డు నుండి పెర్కిట్ గ్రామం వరకు కొనసాగింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇన్చార్జ్ వినయ్ రెడ్డి, సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జెండాలు చేత పట్ నినాదాలు చేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో శని, ఆది రెండు రోజులపాటు పాదయాత్ర శ్రమదానం నిర్వహించనున్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయి నాయకులు ఈ యొక్క పాదయాత్రలో పాల్గొని సమస్యలను పరిష్కరించనున్నారు. రెండవ రోజు ఆదివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు ఆలూరు గ్రామంలో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో జెండా ఆవిష్కరణ చేస్తారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఆరుగురు రోడ్డులో గల పివిఆర్ గార్డెన్స్ లో పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు.



# గడువు ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదు

## - జిల్లా ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గడువు ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గలవ్యాసం పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ,ఉప ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పనిచేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రక్త పరీక్షల గదిని పరిశీలించి అవసరమైన వారికి ప్రాథమిక వైద్య పరీక్షలు కచ్చితంగా చేయాలని అన్నారు అదేవిధంగా మందులు నిల్వ ఉంచే గదిని పరిశీలించి వర్షా కాలంలో అధికంగా ఉపయోగపడే జ్వరం విరోచనాలు దగ్గు జలుబు తదితర వ్యాధుల మందులను మందులను ఇప్పుడు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యాక్సిన్ గదిని పరిశీలించి గర్భిణీలకు చిన్నారులకు సమయాలలో వ్యాక్సినేషన్ చేయాలని ఆదేశించారు. నువ్వు ఎంతమంది రోజు ఎంతమంది అవుట్ పేషెంట్లు ఏ ఆసుపత్రికి వస్తున్నారని అడిగి సీజనల్ వ్యాధులు (మిగతా 2లో)

## ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ధర్పల్లి మండలం ఒన్నాజిపేట్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, ఎరువుల గోడౌన్‌లను కలెక్టర్ సందర్శించారు. అలాగే, ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో గల అంగన్వాడి కేంద్రాలను, సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. (మిగతా 2లో)




# నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద ఎకో టూరిజం అభివృద్ధికి9.98 కోట్లతో అభివృద్ధి...

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయం వద్ద 9 కోట్ల 98 లక్షల రూపాయలతో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ టూరిజం కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ టూరిజం కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి స్వదేశ్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా నిజాంసాగర్ జలాశయం వద్ద ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం 9 కోట్ల 98 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నిజాంసాగర్ జలాశయం వద్ద ఇప్పటికే 12 ఎకరాల 30 గంటల భూమిని ఎకో టూరిజం అభివృద్ధికి సేకరించడం జరిగిందని గుర్తించిన ఆ స్థలంలో వెంటనే భూమి చదును, పిచ్చి మొక్కల తొలగింపు పనులు త్వరగా పూర్తి చేసి ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా డీలక్స్ రూమ్ లు, సూట్ రూమ్ లు, స్పా మరియు యోగా సెంటర్, రెస్టారెంట్, డార్మెటరీ, మెయిన్ ఎంట్రెన్స్ ఆర్చ్, థీమ్ గార్డెన్ మరియు చిన్న పిల్లల ప్లే ఏరియాల నిర్మాణాల కోసం శంకుస్థాపనకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టూరిజం కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డిఈ విద్యాసాగర్, ఏఈ సోహెల్, జిల్లా టూరిజం అధికారి జగన్నాథం పాల్గొన్నారు.

## చిరుత దాడిలో దూడ మృతి..

**సూర్య- నవీపేట్**



చిరుత పులి దాడిలో దూడ మృతి చెందిన సంఘటన మండలంలో గల మహంతం గ్రామ శివారు గుట్ట ప్రాంతంలో చోటుచేసుకుంది. మహంతం గ్రామానికి చెందిన మేకల లక్ష్మణ్ గుట్ట ప్రాంతం వ్యవసాయ పొలంలో గల షెడ్డులో నాలుగు గేదెలు, మూడు దూడలను రోజు మాదిరి శుక్రవారం సాయంత్రం కట్టేశాడు. ఇంటికి వెళ్లి తిరిగి రాత్రి 10 గంటలకు షెడ్డు దగ్గరకు వచ్చి గేదెలకు గడ్డి వేసి ఇంటికి వెళ్ళాడు. శనివారం ఉదయం వెళ్లి చూసేసరికి సగానికి పైగా తినేసిన దూడ కళేబరం షెడ్ లో పడి ఉండటాన్ని చూసి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. నవీపేట్ సెక్షన్ ఆఫీసర్ జహూర్ హుల్ హక్ సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని షెడ్డు వద్ద పాదముద్రలను పరిశీలించి చిరుత పులి గా గుర్తించారు. అనంతరం దూడ మృతదేహానికి పశువుల డాక్టర్ నరేందర్ తో పంచనామ నిర్వహించారు. ఈ ప్రాంతంలో గల రైతులు వ్యవసాయ పొలాల వద్ద పశువులను కట్టేయొద్దని, రాత్రివేళల్లో పొలానికి వెళ్లొద్దని సెక్షన్ ఆఫీసర్ సూచించారు. ఆయనతోపాటు రెంజల్ సెక్షన్ ఆఫీసర్ కుతుబోద్దిన్, యంచ బీట్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ఉన్నారు.

## బిడ్డకు తల్లిపాలు ఎంతో ముఖ్యం

**- శిశు సంక్షేమ శాఖ అధికారి**

**సూర్య- బిక్కనూర్**



బిడ్డకు తల్లిపాలు ఎంతో ముఖ్యమని శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రమీల అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పాత హరిజనవాడ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు త్రాగించాలని, తల్లిపాలు తాగడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలకు తల్లిపాలకు మించిన ఔషధం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగ,అరుణ్ అంగన్వాడి కార్యకర్త సునీత, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు

## గవర్నర్ చేతుల మీద గోల్డ్ మెడల్ అందుకున్న బాన్సువాడ విద్యార్థిని.

**సూర్య బాన్సువాడ**



ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ పరిధిలోని రుద్రూర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన పాత బాన్సువాడకు చెందిన సోమనగారి వర్షిణి గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. శనివారం హైదరాబాద్ జరిగినకార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విద్యార్థినికి గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, బాన్సువాడకు చెందిన పలువురు విద్యార్థినీ అభినందించారు.

## ఆలయ హుండీ లెక్కింపు..

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని అటవీ ప్రాంతంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీని శనివారం దేవాదాయ శాఖ పరిశీలాకులు కమల ఆధ్వర్యంలో లెక్కించారు. భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.2,01,325 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కమలాకర్ రెడ్డి, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

**- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి**

**సూర్య నిజాంసాగర్**



భూభారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతంగా చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. శనివారం సాయంత్రం నిజాంసాగర్ తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిశీలన వివరాలను, తహసిల్దార్ బిక్షపతి కి అడిగి తెలుసుకున్నారు. మండలంలో 1195 దరఖాస్తులు వచ్చాయని వాటిలో నుండి ఇప్పటివరకు 48 దరఖాస్తులను పరిష్కరించి ఆన్లైన్ చేయడం జరిగిందని అన్నారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ సాదా బైనమా, కొత్త అసైన్మెంట్, పిఓటి లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రైతు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. రెవెన్యూ భూములకు సంబంధించి సమస్యలు ఉండి దరఖాస్తుల వచ్చిన వాటిని పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్, అటవీ శాఖ సిబ్బందితో కలిసి జాయింట్ సర్వే నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు . సేత్వార్, కాస్రాకి పట్టా ఉన్న పరంపోగు భూముల రైతుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, సర్వేయర్ శ్రీకాంత్ తో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

**- ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పశువైద్యాధికారి**

**సూర్య మాక్లూర్**



గొర్రెల్లో నీలి నాలుక నివారణకు మండలంలో టీకాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు మండల పశువైద్యాధికారులు ఉమామ సాహేర్ పేర్కొన్నారు. మండలంలోని ఒడ్యాట్ పల్లి,అమ్రాద్, ముత్యంపల్లి గ్రామాలలో గొర్రెలకు నీలి నాలుక నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి మాట్లాడుతూ నీలి నాలుక వ్యాధి ప్రధానంగా నోరు,ముక్కు పొరలు మరియు అధిక జ్వరం,లాలాజలం కారడం కంటి,ముక్కు నుండి స్రావాలు, కుంటితనం కూడా ఉంటుందని నాలుక నీలం రంగులోకి మారడం తర్వాత మేత మేయలేక జీవాలు నీరసించి పోతాయని తెలిపారు. అందుకే సకాలంలో వ్యాధి సంబంధిత టీకాలు వేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వినీత, కళ్యాణి,అహ్మద్ పాషా,గంగాధర్,సికిందర్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు.. బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్రను అడ్డుకున్న బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. పాదయాత్ర ద్వారా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుందామనే ఆలోచనతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకున్నందుకు బిజెపి నాయకులను అరెస్టు చేయడం జరిగిందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మందుల బాలు, జిల్లా రైతు నాయకుడు నూతల శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షుడు రమావత్ సురేష్ నాయక్ తదితరులు ఆరోపించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవే నెరవేర్చే వరకు పోరాటం సాగిస్తామని అన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం ముందుగా తెలంగాణ మహిళలకు నాలుగు వల పింఛన్లు, కళ్యాణ లక్ష్మితో తులం బంగారం, బీసీ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది హాజరును పేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల ప్రవేశాలు, హాజరవుతున్న వారి సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఇంకనూ ఏమైనా వసతులు అవసరం ఉన్నాయా అని ప్రధానోపాధ్యాయులను అడిగారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఎరువుల గిడ్డంగులలో అందుబాటులో ఉన్న నిల్వలు స్టాక్ రిజిస్టర్ లోని వివరాలకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వెంటదివెంట ఇండెంట్ పెట్టి ఎరువుల నిల్వలను తెప్పించుకోవాలని సొసైటీల కార్యదర్శులను ఆదేశించారు. ఎరువుల వివరాలతో కూడిన స్టాక్ బోర్డులను ప్రతి చోటా తప్పనిసరిగా ప్రదర్శించాలని, శాశ్వత ప్రాతిపదికన బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నందున, ఎక్కడ కూడా ఎరువుల కోసం రైతులు ఇబ్బం దులు పడకుండా ప్రణాళికాబద్ధంగా పంపిణీ జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎల్లారెడ్డిపల్లిలో ఒకే ప్రాంగణంలో మూడు అంగన్వాడి కేంద్రాలు కొనసాగుతుండడాన్ని గమనించిన కలెక్టర్, ఎందుకు ఒకేచోట నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. గదులు ఒకేచోట అందుబాటులో ఉన్నందున ఒకే ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని స్థానిక అధికారులు తెలిపారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ రజితను ఆదేశించారు. కాగా, ఎల్లారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## గడువు ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదు

(మొదటి పేజీ తరువాయి)

పరవాలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యుల వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు విధుల్లో అలసత్వం గానీ అశ్రద్ధ గాని వహించరాదని సిబ్బంది పట్ల కట్టిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ కు ఆదేశించారు ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత ను పరిశీలించారు గ్రామంలో అపరిశుభ్రత వాతావరణం ఏర్పడకుండా క్రమం తప్పకుండా పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలని ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభు కిరణ్ దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జోహార్ కేసన్నపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మీనాక్షి దేవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జనహిత పాదయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



"తెలంగాణ కాంగ్రెస్ జనహిత పాదయాత్ర"లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం ఆలూరు నుండి ఆర్మూర్ పట్టణం వరకు జరిగిన పాదయాత్రలో మీనాక్షి నటరాజన్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడంలో తెలంగాణ దేశంలో నే ఒక నమూన అన్నారు. 4 వేల కి.మీ ,పైగా పాదయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల మనసులను అర్థం చేసుకున్న రాహుల్ గాంధీని అనుసరించడం వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకోవాలని రాహుల్ గాంధీ పిలుపు మేరకు మీనాక్షి నటరాజన్ , మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రను ప్రారంభించారు అన్నారు .ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు తెలుపుతూ ప్రజా పాలన అందివ్వడానికే ఈ పాదయాత్ర అని అన్నారు ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూలమైన నేలలు

## - మండల వ్యవసాయ అధికారి హరీష్ వెల్లడి

**సూర్య మోర్తాడ్**

మోర్తాడ్ మండలం పరిధి గ్రామాల్లో ఆయిల్ పామ్ పంట సాగు కోసం అనుకూలమైన నేలలు ఉన్నాయని, ప్రతి రైతు ఆయిల్ పామ్ పంట వేసి మంచి లాభాలు పొందవచ్చునని, మండల వ్యవసాయ అధికారి హరీష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం రైతులతో పాటు పలు కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆయిల్ పామ్ పంటపై అవగాహన కల్పించారు. అనంతరం హరీష్ మాట్లాడుతూ, వాస్తవంగా రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన లేక ముందుకు రావడం లేదన్నారు. అందుకొ సమే మండలం పరిధి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించడం కోసం అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. ఆయిల్ పామ్ పంటపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో పలు విషయాలను రైతులకు వివరించారు. రైతులు ఏ పంట పండించిన ఆ పంట కొనుగోలులో దళారి వ్యవస్థ ఉంటుందని, కానీ ఆయిల్ పామ్ పంట కొనుగోలులో దళారి వ్యవస్థ ఉండదని స్పష్టం చేశారు. ఈ పంట కోసిన కేవలం 24 గంటల్లోనే పంట అమ్మకాలు పూర్తి అవుతాయి అని అన్నారు. అంతేకాకుండా వాతావరణంలో మార్పుల వల్ల గాలి, వాన, ఈదురుగాలుల వల్ల ఎలాంటి నష్టం కలిగే అవకాశాలు లేవన్నారు. రాష్ట్రంలో ఏ పంటకు లేనివిధంగా ఈ ఆయిల్



పామ్ పంటకు చట్టం చేయబడిందని అన్నారు. అమ్మకాలు కొనుగోలు కార్యక్రమాలు అన్ని చట్ట పరిధిలోనే జరుగుతాయన్నారు. ఆయిల్ పామ్ పంట దిగుబడి వచ్చేసరికి నాలుగు సంవత్సరాల సమయం పడుతుందన్నారు. అయితే నాలుగవ సంవత్సరం మొదలుకొని సుమారు 35 నుండి 40 సంవత్సరాల వరకు ప్రతి 15 రోజులకు ఒకసారి దిగుబడి వస్తుంద న్నారు. అంతే కాకుండా ఆయిల్ ఫామ్ పంట దిగుబడి వచ్చే సమయ మధ్యకాలంలో అంతర్పంటగా వేరే ఏదైనా పంట వేసుకొని ఆదాయం పొందవచ్చు నన్నారు. కాగా మొదటి నాలుగు సంవత్సరాల వరకు ఒక ఎకరానికి 4,200 లు , 4 సంవత్సరాలకు గాను 16,800 పెట్టుబడి సహాయాన్ని కూడా ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటే సమయంలో ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటించుకోవచ్చునన్నారు. ఆయిల్ పామ్ కోసం బ్యాంకులో మీరు డిడి కట్టగానే గుంతలు తీయడం, మొక్కలు నాటడం, మొక్కల రవాణా ఖర్చుతో పాటు మూడు సంవత్సరాల పాటు పంటకు సంబంధించిన ఖర్చుతోపాటు నిర్వాహణ ఖర్చులు కూడా ప్రభుత్వపరంగా చూసుకోవడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను 90 శాతం ప్రభుత్వ రాయితీతో సరఫరా చేస్తున్నట్లు హరీష్ తెలిపారు. కేవలం 20 రూపాయలకు ఒక మొక్క చొప్పున ఒక ఎకరానికి 50 మొక్కలు వెయ్యి రూపాయలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ పంటకు బిందు సేద్యం పరికరాలు కూడా 80 నుండి 100% సబ్సిడీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పంటకు కూలీల అవసరం కూడా అంతగా ఉండదన్నారు. రైతుల సౌకర్యార్థం ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేయడం కోసం తిమ్మాపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు హరీష్ అన్నారు. రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ పంట వేయాలనుకునే వారు మీ దగ్గరలో ఉన్న ఏఈఓ ను గాని, ఏపీవో ను గాని సంప్రదించి మీ యొక్క వివరాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి రాజాగౌడ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారిని శ్రీలత, ప్రియునిక్ కంపెనీ మేనేజర్ సాయి కిరణ్, క్లస్టర్ అధికారి ప్రేమ్ సింగ్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రం లోని స్థానిక సిద్ధార్థ విద్యాలయంలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 6 నుండి 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు వారి వారి తల్లిదండ్రుల సహకారంతో 60 రకాల పలు వంటకాలు చేసి పాఠశాల ఆవరణలో ప్రత్యేక ప్రదర్శన చేసి వంటకాల తయారీ విధానం, వాటిలో ఉండే పోషకాల గురించి వివరించారు. జంకు ఫుడ్ వల్ల కలిగే దుష్ఫలితాల గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. విద్యార్థులు తయారుచేసిన వంటకాలను పలువురు అధికారులు,రాజకీయ పార్టీల నాయకులు తిలకించి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ బండి సుధాకర్, ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ ఉపాధ్యాయులు మోహన్ గౌడ్,రవి,బాబు,వాసంతి, కల్పన, భాస్కర్, సర్దార్, శైలజ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతన రేషన్ కార్డులకు సంబంధించి లబ్ధిదారులకు అందించేందుకు వచ్చిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎమ్మార్వో సునీత పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాలు అందించాలని చెప్పడంతో ఎమ్మార్వో వద్ద సరైన పత్రాలు లేక రెవెన్యూ సిబ్బందిపై ఆధారపడడంతో ప్రభుత్వ సలహాదారు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు పెట్టి ప్రజల కోసం సంక్షేమ పథకాలు చేపడుతుంటే, ప్రజలకు వివరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ప్రజలకు జవాబు దారిగా పనిచేయాలని సూచించారు. అనంతరం లబ్ధిదారుల వివరాలను డిప్యూటీ ఎమ్మార్వో రోజారెడ్డి అందించడంతో రేషన్ కార్డుల పంపిణీ చేశారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**సూర్య- బిక్కనూర్**



రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల రేషన్ డీలర్ల సంఘ సభ్యులు ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘ సభ్యులు మాట్లాడుతూ తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు క్వింటాలుకు 300 చెల్లించాలని, 5 వేల రూపాయల వేతనాన్ని అందించాలని, రేషన్ డీలర్ల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు సామల భరత్ కుమార్, జగదీష్, నర్సింగ్ రావు, యాస రమేష్ రెడ్డి, కర్నాల శ్రీనివాస్ మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# దోస్త్ మేరా దోస్త్..

## - స్నేహితుల దినోత్సవం ఎందుకు జరుపుకుంటారంటే?

**సూర్య రాజంపేట**




స్నేహం గురించి ఎంత చెప్పినా తక్కువే. దోస్త్ మేరా దోస్త్.. స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల అని స్నేహం గురించి ఎన్ని పాటలు పాడినా, ఎంత మంది కవులు వచ్చి స్నేహం గురించి పొగిడినా దాని గొప్ప తనం వర్ణించలేనిది. ఎందుకంటే స్నేహంలో ఉండే ప్రేమ అలా ఉంటుంది. మనకు ఏ చిన్న కష్టం వచ్చినా సరే ఆ కష్టాల్లో పాలు పంచు కోవడానికి ముందుండేది స్నేహి తులే. అంతే కాకుండా,మనం మనకు ఎలాంటి సంఘ టనలు ఎదురైనా లే దా మన ఇంటిలో చెప్పుకోలేని విష యాలు కూడా మ న దోస్తులతో చెప్పుకు ంటాం. అందుకే అంటారు స్నేహి తుడు అనేవారు దేవుడు ఇచ్చిన గొప్పవ రం అని. ఇక స్నేహానికి ఆస్తులు అవసరం లేదు, భాష కూడా అవసరం లేదు ఇవన్నీ లేకుండా మన జీవిత ంలోకి వచ్చి మ నకు తోడు నీడగా ఉంటారు ఫ్రెండ్స్. మనం ఎన్నో విష యాలను వారి నుంచి తెలుసుకుంటాం. అందుకే ఓ మహకవి అన్నాడు, ఒక మంచి పుస్త కం వంద మంది స్నేహి తులతో స మానం, అలాగే ఒక మంచి స్నేహితుడు గ్రంథాలయంతో సమానం. దీని బట్టే మనం స్నేహం గొప్పతనం తెలుసు కోవచ్చు.

**స్నేహితుల దినోత్సవం ఎందుకు జరుపుకుంటారంటే?**

ప్రతి నెల ఆగస్టు మొదటి ఆదివారం ఈ స్నేహితుల దినోత్సవం జరుపుకుంటాం. అయితే మొదట ఈ స్నేహితుల దినోత్సవం 1919లో అమెరికాలో గ్రీటింగ్ కార్డ్స్ పరిశ్రమను నిర్వహించే హాల్ మార్క్ కార్డ్స్ అనే వ్యక్తిలో మొదలైన ఆలోచనే ఈ స్నేహితుల దినోత్సవం. తర్వాత 1958 జూలై 20న పెరుగ్వే పట్టణంలో డాక్టర్ ఆర్టేమియా బ్రాకో స్నేహితుల విందు సమయంలో ఈ దినోత్సవాన్ని ప్రతి పాదించారు. యూఎస్ జనరల్ అసెంబ్లీలో జూలై 30ని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం గా ప్రకటిం చింది. ఇక తర్వాత నుంచి చాలా దేశాలు ఈ వేడుకలు జరుపుకుంటున్నాయి.

# మొక్కలు పీకిన 7 కుటుంబాలపై కేసు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం షేర్ శంకర్ తండాలో నాటిన 218 మొక్కలను జోగురాంగుట్టకు చెందిన 7 కుటుం బాలు పీకేశాయి. ప్రభుత్వం వన మ హోత్సవం కింద నాటిన మొక్కలను తొలగించి అధికారులను బెదిరించారు. వారికి సొంతగా భూములు ఉన్న ఫ్రపుటికీ ఫారెస్ట్ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు శనివారం నమోదు చేశారు. కలెక్టర్ దృష్టికి ఈ ఘటనను తీసుకెళ్తామన్నారు.

# మెడికల్ కాలేజీలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

## - కేక్ కట్ చేసి సంబరాలు నాయకులు నిర్వహించిన నాయకులు...

### - మెడికల్ కళాశాల నిర్మాణ ప్రధాతకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరద బట్టు వేణు రాజ్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి తో కలిసి నగరంలో గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో నిర్వహించారు. శనివారం మెడికల్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సుదర్శన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రామర్తి గోపి, వేణు రాజులు మాట్లాడుతూ పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లా అభివృద్ధి ప్రదాత అని గతంలో ఆయన మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి కొరకు, జిల్లా అభివృద్ధి కొరకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీటిపారుదల,ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసే శాఖల్లో పలు రకాల విప్లవాత్మక మార్పులు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ముఖ్యంగా నీటిపారుదల శాఖ మంత్రిగా పలు ప్రాజెక్టులతో పాటు ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి ప్రజలకు సాగునీరు తాగునీరు అందించారని గుర్తు చేసుకున్నారు. అలాగే ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మన జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను మంజూరు చేయించిన ఘనత కూడా సుదర్శన్ రెడ్డికే దక్కుతుందని ఎంతోమంది పేద విద్యార్థులు ఇక్కడ ఉచితంగా వైద్య విద్యను అభ్యసిస్తున్నారంటే అది కేవలం సుదర్శన్ రెడ్డి కృషి ఫలితం అని వారు అన్నారు. భవిష్యత్తులో సుదర్శన్ రెడ్డి అత్యంత కీలకమైన శాఖకు మంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు ఇప్పుడు రాష్ట్రానికి,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలకు మరింత సేవ చేస్తారని ఆకాంక్షిస్తూ ఎన్.ఎస్.యు.ఐ తరపున ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో ..వైద్య కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తో పాటు వివిధ విభాగాల ప్రొఫెసర్లు మెడికల్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ యుఐ నాయకులు సాయికిరణ్ శివ,హరీష్,వినోద్,కౌశిక్, కనకరాజు,బన్నీ,కిషోర్ పాల్గొన్నారు.

# సామాజిక సేవకు ఆదర్శం మంచాల జ్ఞానేందర్

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, మంచాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్‌కి గత 30 ఏళ్లుగా కొనసాగుతున్న స్నేహ బంధం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. అయ్యప్ప స్వామి మాలలో మొదలైన వీరి స్నేహం, అహోరాత్రాలు సేవలో నిరంతరం పయనిస్తోంది.సామాజిక సేవ, ప్రజల సంక్షేమం కోసం ఈ ఇద్దరు మిత్రులు చేసే కృషి ఇన్నాళ్లు ప్రేరణగా నిలిచింది. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఈ అభ్యున్నత స్నేహాన్ని గుర్తు చేసు కుంటూ వీరి స్నేహం మరెన్నో సేవా ప్రాజెక్టులకు పునాది కావాలని స్థాని కులు అభిలాషిస్తున్నారు.

# సన్న బియ్యాన్ని బిజెపి పాలిత రాష్ట్రాలలో అందించాలి

సూర్య- బిక్కనూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంటే కొందరు బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని చెప్పడం సిగ్గుచేటని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రేషన్ కార్డులను చివరిసారిగా పంపిణీ చేయడం జరిగిందని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని దోచుకొని 70




వేల కోట్ల అప్పును అప్పజెప్పి పోయిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిపాలనతో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామని, కేవలం 9 రోజుల్లోనే 9, వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ లాంటి కార్యక్రమాలు చేపడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో సన్న బియ్యాన్ని అమలు చేసే విధంగా స్థానిక బిజెపి నాయకులు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ ఎంపీపీలు గాల్ రెడ్డి,బల్యాల రేఖ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కుంట లింగారెడ్డి, ఎడ్ల రాజారెడ్డి, దుంపల మోహన్ రెడ్డి, నీల ఆంజనేయులు,వెంకన్నగారి బాగారెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎమ్మార్వో సునీత, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

సూర్య రాజంపేట



రాజంపేట మండలంలోని ఆరగొండ, కొండాపూర్, ఎల్లారెడ్డి పల్లి గ్రామాలలో ఇటీవల జరిగిన దుర్ఘటనలలో మరణించిన. గాయపడిన వారి కుటుంబాలను ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చి, ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలుస్తానని, అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు ఉన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు..

## ఆసరా పెన్షన్ల పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలి

సూర్య- బిక్కనూర్



రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు, వివిధ రకాల కార్మికులకు అందజేస్తున్న ఆసరా పెన్షన్లను పకడ్బందీగా లబ్ధిదారులకు అందించాల ని, ఐకెపి డి ఆర్ డి ఓ సురేందర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బ ందికి సూచించారు. శని వారం మండల కేంద్రంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ సమీపంలో లబ్ధిదారులకు అందిస్తున్న ఆసరా పెన్షన్ల పంపిణీని ఆయన పరిశీలించారు. ఐరిస్ విధానం ద్వారా కొంత జాప్యం జరుగుతుందని, వృద్ధులలో కంటి ఆపరేషన్లు చేసుకోవడం వల్ల ఐరిస్ రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సూచించారు. పెన్షన్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సాయిలు, సి సి శ్రీనివాస్, సబ్ పోస్ట్ మాస్టర్ శివాజీ రాథోడ్ నాయక్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఉన్నారు

## పేదల పెన్నిధి, రైతు బంధువుడు,ఎమ్మెల్యే
## పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

సూర్య రెంజల్



పేదల పెన్నిధి, రైతు బంధువుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, సాటపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేకులను కట్ చేసి సంబరాలను అంబరాన్ని అంటే విధంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా,నియోజకవర్గ, మండల అభివృద్ధి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న మహనీయుడు సుదర్శన్ రెడ్డి అని కొనియాడారు. రైతుల సంక్షేమం కోసం, పేదల కోసం, నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే మహనీయుడు అన్నారు. ఈ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షులు సాయ రెడ్డి, మాజీ ఏఎంసి ఉపాధ్యక్షుడు ధనుంజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిహెచ్ రాములు, సాయిబాబాగౌడ్, గంగా కృష్ణ,గయాసోద్దీన్,ఒడ్డెక్కమోహన్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, కాంగ్రెస్ బోధన్ యూత్ అధ్యక్షులు కార్తీక్, మండల అధ్యక్షులు కిరణ్, డైరెక్టర్లు కుర్మే శీను, అంజయ్య, మాజీ సర్పంచ్ గణేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు నరసయ్య, నితిన్, హాజి ఖాన్, రవి, వినోద్, బాబు నాయక్,అనిల్, సాయగౌడ్, శ్రీకాంత్, షౌకత్, శంకర్, సాయిలు, లింగం, లక్ష్మణ్, కుదుస్, పురుకాన్, శ్రీనివాస్, యోగేష్, అవేజ్, సిరాజ్, సురేష్, పోచయ్య, దేవిదాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంగీత నృత్య కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

సూర్య - మోపాల్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని, సుభాష్ నగర్ జ్ఞాన సరస్వతి ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో సంగీతం, నృత్య కోర్స్ ల్లో ప్రవేశలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ రవీంద్ర రాజు ఓ ప్రకటనలో తెలిపారు. హిందూస్తానీ, కర్ణాటక గాత్రం, కూచిపూడి, కథక్ శాస్త్రీయ నృత్యం విభాగల్లో చేరేందుకు అవకాశం ఉందన్నారు. తరగతులు మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరుగుతాయని అన్నారు. 10 నుంచి 50 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. ఒక్కో కోర్సుకు ఏడాదికి రూ. 1,425 చెల్లించాలన్నారు. ఈ నెల 7వ తేది లోపు రూ. 50 అదనపు రుసుముతో తమ దరఖాస్తులు పాఠశాల కార్యాలయంలో అందించాలన్నారు.

## ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

**- మున్సిపల్ కమిషనర్**

సూర్య ఇందూర్



ప్రతి ఇంట్లో,పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు సూచించారు.నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నిర్మల హృదయ పాఠశాలలో విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ..ఇంటి ఆవరణ లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలన్నారు.వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు.ప్రధానంగా ఇంటికి వచ్చే చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేయాలని తెలిపారు.తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని చెప్పారు.

**ప్లాస్టిక్‌తో అనర్థాలెన్నో..**

ప్లాస్టిక్ వాడకంతో అనారోగ్యాలపాలయ్యే అవకాశం ఉందని డీసీ రవిబాబు సూచించారు. ప్లాస్టిక్?ను పూర్తిగా నిషేధించి ప్రకృతిని కాపాడాలన్నారు. తిను పదార్థాలను కవర్లలో నిల్వ చేయద్దని సూచించారు. విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను అవగాహన కలిగించుకొని ఇతరులకు వివరించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిబ్బంది,పాఠశాల సిబ్బ ంది పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

సూర్య రెంజల్



బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్నూరు కాపు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శని వారం మండల కేంద్రంలో గ్రామ మున్నూరు కాపు అధ్యక్షులు లోలపు శేఖర్ సమక్షంలో కాంగ్రెస్ నాయ కుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదినం పురస్కరించుకొని కేకు కట్ చేసి సంబరాలను జరిపారు. ఎమ్మెల్యే గతంలో బంధాల రోడ్డు నిర్మాణం చేపడతానని చెప్పి రోడ్డు ను వేయించిన ఘనత ఎమ్మెల్యే దేనిని అన్నారు. రైతుల కోసం సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కమిటీ సభ్యులు సురేష్, సాయన్న, హన్మండ్లు, శ్రీనివాస్,గణేష్ నితిన్, నవీన్, సాయికుమార్, గంగాధర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే హామీ

సూర్య రాజంపేట



రాజంపేట గ్రామంలోని హనుమాన్ ఆలయ అభివృద్ధికి సంబంధించి ఆలయ సభ్యులు శనివారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందిస్తూ, ఆలయ అభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

సూర్య ఇందూర్



మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిజామాబాద్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నిజామా బాద్ కాంగ్రెస్ భవన్ లో నాయకు లు శనివారం కేక్ కట్ చేసి సంబు రాలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ రాష్ట్ర సహకార యూని యన్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి,నుడా ఛైర్మన్ కేశవేణు, జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నగేష్ రెడ్డి, నరాల రత్నాకర్,యూత్ కాంగ్రెస్ నాయకుడు విపుల్ గౌడ్,కాంగ్రెస్ ఓబీసీ నాయకుడు నరేందర్ గౌడ్, ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సూర్య- నవీపేట్:



మండల కేంద్రానికి చెందిన సభ కౌసర్ కు 56 వేలు తడగాంకు చెందిన ఐలాపురం నడిపి పోశెట్టికి 23 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భగవాన్ మాట్లాడుతూ. వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స చేయించుకున్న బాధితులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశామని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరుకు కృషిచేసిన మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డికి బాధితుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోస్రా సాయిరెడ్డి, గోపాల్, గంగాధర్, వసంత్, రాయల కృష్ణ, జమీర్, రవి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మరుల స్ఫూర్తితో హక్కులకై ఉద్యమిస్తాం

**- వెంకట్ గౌడ్**

**సూర్య.. నసురుల్లాబాద్**

అమరుల యాదిలో గీతన్నల సామాజిక చైతన్య యాత్రలో బాగంగా శనివారం నసురుల్లబాద్ మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్ గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తి రక్షించడానికి అనేకమంది వీరులు పోరాటం చేసి హక్కులను సాధించుకున్నారన్నారు. హక్కులను ఈనాటి ప్రభుత్వాలు రద్దు చేయాలని ప్రయత్నం చేస్తే కల్లు గీత కార్మికులు ఉద్యమాలు చేస్తారన్నారు. సంఘం వృత్తి రక్షణకై పోరాటాలు చేసి వృత్తిని రక్షించుకుంటామన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గీత కార్మికులకు ఇచ్చిన




హామీలను అమలు చేయాలని ప్రతి గ్రామానికి ఈత తాటి చెట్ల పెంచుకోవడానికి పది ఎకరాల భూమిని ఇవ్వాలని ,ప్రతి గీత కార్మికుడికి బైక్ ఇవ్వాలని గ్రామానికి టాటా ఏసీ వెహికల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లుగీత వృత్తిని నమ్ముకొని ఈరోజు రాష్ట్రంలో మూడు లక్షల మంది ఉన్నారని వృత్తిని రక్షిస్తే మూడు లక్షలతో పాటు ఇంకా ఆదనంగా మూడు లక్షల మంది గౌడ గీత కార్మికులకు దీనిపై బ్రతకడానికి అవకాశం ఉంటుందన్నారు . గౌడ కులస్తులకు జీవనాధారమైన కల్లు గీత వృత్తి తొలగించి కేవలం మద్యం ఫ్యాక్టరీల యజమానుల కోసం ప్రభుత్వాలుపాకులాడుతున్నాయని మండిపడ్డారు . కల్లు గీత వృత్తిపై కల్తీ పేరిట దాడి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. గీత వృత్తి రక్షణకై నష్టం చేయాలని చూస్తే గీత కార్మిక సంఘం పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గౌడ కల్లుగీత కార్మికులు ఐక్యంగా వృత్తి రక్షణ పోరా టాలకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు యాదగిరి గౌడ్, జిల్లా అధ్యక్షులు వెంకట గౌడ్ ,మైస గౌడ్ ,నర్సా గౌడ్ ,లక్ష్మణ్ గౌడ్, యాదగిరి గౌడ్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య- నవీపేట్**



మాజీ మంత్రి వర్యులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి 75వ పుట్టిన రోజు వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు నాగేపూర్, లింగాపూర్, యంచ గ్రామాల్లో శని వారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలు రు, బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసి బాసర రహదారిపై కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకుని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. గతంలో మంత్రిగా పనిచేసి జిల్లాకు మెడికల్ కాలేజ్ ని తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిదేనని, అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించా రని. విద్య వైద్యం అందించే విషయంలో ఆయన ముందుంటారని ఆయన సేవలను కొనియాడుతూ ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా జీవించాలని దేవుని గుడిలో అభిషేకం చేసి వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెంటు కోతలు ఉండకుండా చూడాలని బిజెపి పార్టీ వినతి

**సూర్య ముప్కాల్**



మండల కేంద్రంలో కరెంటు కోతలు ఉండ కుండా చూడాలని నిరంతరం 24 గంటల కరెంటు ను అందిం చాలని కోరుతూ మండల బిజెపి పార్టీ సభ్యులు అందరూ కలిసి ఏఈ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని శనివారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ మాట్లాడుతూ పేదవారి కి రైతులకు కరెంటు కోతలు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ ముసుగు భూమేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన విధంగా 24 గంటల కరెంటు అందరికీ అందించాలని, రాబోకాల ంలో కోతలు జరిగితే ఊరుకునేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం అధ్యక్షుడు దినేష్, గోపీనాథ్, శ్రీనివాస్ గౌడ్, ముత్తన్న, జైడి రవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ ఆలయంలో అన్నదానం

**సూర్య ముప్కాల్**



ముప్కాల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వద్ద స్వామి వారికి గురడి కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనం తరం భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఇకమీ దట ప్రతి శనివారం రోజు అన్నదాన సత్రం చేపట్టడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు, గురడి కాపు సంఘ పెద్దలు ఈ సందర్భంగా తెలిపారు.

## ఎమ్మెల్యేని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య- నవీపేట్**



మాజీ మంత్రివర్యులు, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుద ర్శన్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తన నివాసంలో కాంగ్రెస్ నాయకులు, నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు జంగిటి రాంచందర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లాకు ఎనలేని సేవలు అందించిన నాయకుడు, ప్రజల మనసులు గెలుచుకున్న జన హృదయ నేత, మాజీ మంత్రివర్యులు, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి హృద యపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మీ నాయకత్వం లో జిల్లాను మరింత అభివృద్ధి చేయాలని. మీకు ఆయురారోగ్యాలు కలగా లని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## జిల్లా కలెక్టర్ కు గ్రామ సమస్యలపై వినతి..!!!

**సూర్య ముప్కాల్**



ముప్కాల్ గ్రామపంచాయ తీ కార్యాలయంలో దాదా పు 140 నుంచి 150 కుటుం బాల ఇంటి నంబర్ల తప్పిదా లు, మార్పులు మరియు వెంచర్ల నిమిత్తం 10% పంచాయితీ భూములు అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల స్థలాల ప్రక్రియలో భాగంగా గుడి,బడి అవ సరాల కోరకు ఉంచిన ప్లాట్లు గుర్తించి తక్షణమే వాటిని అర్హులైన పేదలకు ఇళ్ళ పట్టాలను అందించాలని గ్రామస్తుల తరుపున కోరుతూ ఈ రోజు జిల్లా కలెక్టర్ గార్కి 'గ్రామపరి రక్షణ సమితి' ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. అందుకు వారు సానుకూలంగా స్పందించి 15 నిమిషాల పాటు మాట్లాడారు.డీపీవో శ్రీనివాస్ కు సైతం సమస్యలను తెలుపుతూ వినతి పత్రాన్ని అందజేశా రు.ఈ కార్యక్రమంలో 'గ్రామపరిర క్షణ సమితి' గౌరవ అధ్యక్షులు నాయకు డు సంతోష్, అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సభ్యులు కట్ట మహేష్, కల్లు స్వామి, కట్ట గోపి, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి

**సూర్య ముప్కాల్**



ఇందిరమ్మ ఫ్లాట్లలో గుడికి బడికి కేటాయించిన ప్లాట్లను విచారణ చేసి వెలికి తీయాలని కోరుతూ మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ శనివారం తహసిల్దార్ ముంతాజు ద్దేన్, ఎంపీడీవోల మోహిఉద్దీన్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇది కాక గ్రామం లో గ్రామపంచాయతీకి సంబంధి ంచిన 10% భూమిని సైతం విచారణ చేసి బయటకు తీయలనీ కోరడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో అబ్రర్, సుభాష్, గంగాధర్, లింగం, సురేష్,గోపీ తదితరులు పాల్గొన్నారు.

## జి.జి. కళాశాలను సందర్శించిన టి.జి.సి.టి.ఏ. రాష్ట్రకార్యదర్శి డా. బ్రిజేష్

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలను శనివారం "తెలంగాణ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్"కార్యదర్శి డా.బ్రిజేష్ జిల్లా కార్య వర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాలలు మరియు అధ్యాపకుల క్షేత్ర స్థాయి సమస్యలను తెలుసుకున్నారు.రాష్ట్ర అధ్యాపకుల సమస్యలకు అధికారుల నుండి, ప్రభుత్వం నుండి జరుగుతున్న కృషిని తెలి యజేశారు.బదిలీలు, కెరీర్ అడ్వాన్స్ స్కీమ్, వంటి తదితర అంశాల పై విశేషమైన కృషి చేసిన కార్యదర్శి డా.బ్రిజేష్ ను అధ్యాపకు లు,కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.రామ్ మోహన్ రెడ్డి,గొప్పగా సన్మానం చేశారు.ఈ కార్యక్ర మంలో డా.దండు స్వామి,రంగరత్నం,భరత్ రాజ్, డా.ముత్తెన్న, డా.రాజేశ్, డా.చంద్రశేఖర్, ఎన్సిసి.అధికారి లెఫ్టినెంట్ డా.రామస్వామి,ఏ.ఓ. రామ్ కిషన్,ఉదయ్ భాస్కర్ తదితర అధ్యాపక ఉద్యోగులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పై పాఠశాల విద్యార్థులకు అవగాహన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మానవ హక్కుల సహా యక సంఘము ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా క్యాసం పల్లి తండా లో శనివారం రోజున విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్బంగా రాష్ట్ర హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఎం. ఏ సలీమ్ మానవ హక్కులపై అవగా హన కల్పించారు.ఈ సందర్బంగా పాఠశాలలో నృత్యాలు పలువురిని ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమానికి శ్రీ గురు రాఘవేంద్ర ఇండస్ట్రీస్, శీల శ్రీని వాస్ గాయత్రి ఆటోమొబైల్స్, శ్రీ సాయి నీది ట్రేడర్స్ కాశీనాథ్ లు సహకారం అందేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా హ్యూమన్ రైట్స్ అధ్యక్షురాలు షబానా, ఉమెన్ రైట్స్ రాష్ట్ర సలహాదారు కేతు రమణారెడ్డి, అడ్వకేట్ అనిత,ఇక శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు మోసార్ల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు జమున, పాఠశాల ప్రిన్సిపల్ సిద్ధిరాం రెడ్డి, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్రం నర్సింగ్ ఆఫీసర్ బుక్ చేస్తా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ని కలిసిన టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఈరోజు జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారి అధ్యక్షతన వారి యొక్క బృందం కామారెడ్డి జిల్లా కేంద్రం నాకు విచ్చేసిన సందర్భంగా మదన్ మోహన్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి టిఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా పక్షాన శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలపడం జరిగినది...అనంతరం కామారెడ్డి జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలపై చర్చించగా, ఉద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మరియు వాటి యొక్క పరిష్కారానికి కృషి చేస్తానని మదన్ మోహన్ రావు హామీ ఇవ్వడం జరిగినది.. వారు తెలి పారు.ఈ కార్యక్రమంలో..జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి. .కార్యదర్శి ఎం నాగరాజు..కోశాధికారి ఎం దేవరాజు..అర్బన్ తాలూకా అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడిన ఐదుగురు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్టు

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**




దొంగతనాలకు పాల్పడిన అయిదుగురు అంతరాష్ట్ర దొంగల అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. గత నెల 25న భిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామ శివారు లోగల రెడీమిక్స్ దగ్గర జరిగిన రాబరీకి సంబంధించి క్రైమ్ నం. 263/2025 %ఖ/ం% 310(2), 313, 324(4),317(2) కింద భిక్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయిందన్నారు. అలాగే 27.07.2025న తలమడ్ల గ్రామం శివార్లో ఓ కంపెనీ లో దొంగతనానికి సంబందించిన క్రైమ్ నం 112/2025 331(4), 305(a) భిక్నూర్ పోలీస్ స్టేషన్ లో నమోదయింది. తదుపరి విచారణను పురోగమింపజేసిన భిక్నూర్ పోలీసు అధికారులు బాధితుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాలని పరిశీలించి పలు మూలధన ఆధారాలను సేకరించారు. 25.07.2025 న రాత్రి, బాధితుడు గుర్తు తెలియని నిందితులు రెడీమిక్స్ కంపెనీ లోకి చొరబడి ఇద్దరు వాచ్ మాన్ లను బెదిరించి ఒకవ్యక్తి నుండి సెల్ ఫోన్, కంపెనీ లోనే ఐరన్ రాడ్స్ 11,000/- విలువైన వస్తువులు అపహరించగా, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారున్నారు.తేదీ 27.07.2025 న రాత్రి, బాధితుడు మరో కంపెనీ లో గుర్తు తెలియని నిందితులు చొరబడి 15,00,000/- విలువైన వస్తువులు అపహరించగా, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కామారెడ్డి ఆదేశానుసారం కామారెడ్డి ఏస్పీ చైతన్యారెడ్డి పర్యవేక్షణలో భిక్నూర్ సీఐ, సిసిఎస్ ఇన్స్పెక్టర్, భిక్నూర్ ఎస్ఐ సిబ్బంది తో ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించారు. కేసుకు సంబంధించి భిక్నూర్ టోల్ గేట్ వద్ద ఒకరిని, కామారెడ్డిలో నలుగురుని మరియు హైదరాబాద్లో ఒకరిని మొత్తం ఆరుగురుని అనుమానితులుగా నిందితులను అదుపులోకి తీసుకొని, వారు ఇచ్చిన నేరం ఒప్పుకోలు ఆధారంగా, దొంగిలించి హైదరాబాద్లో దాచి ఉంచిన మొత్తం సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తులు పై రెండు కేసులతో పాటు కొన్ని రోజుల క్రితం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగతనాలకి పాల్పడిన ఇంకా 4 నేరాలకు సంబంధించిన వాటిని కూడా ఒప్పుకున్నారన్నారు. ఆ కేసులకి సంబంధించిన పూర్తి దొంగతనం సొత్తును కూడ స్వాధీన పరుచుకున్నామన్నారు. తానే అలీ, బిర్జేష్ అలీ, సల్మాన్, మొహమ్మద్ సమీర్, హసన్ ఖాన్ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అపహరించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన విచారణాధికారి భిక్నూర్ సీఐ సంపత్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కామారెడ్డి రూరల్ సిఐ S. రామన్, భిక్నూర్ ఎస్ఐ ఆంజనేయులు, సీసీఎస్ ఎస్ఐ . ఉస్మాన్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, సిబ్బంది, ఏఎస్సై వెంకట్రావ్, కిషన్, రాజావీరు, గణపతి, మైసయ్య, స్వామి, రాజేంద్రకుమార్, రవి, భిక్నూర్ సిబ్బంది రజనీకాంత్, రాములు, కిషన్ గౌడ్, గడ్డం నరేష్, రాజేంద్రప్రసాద్, సంజీవ్ కుమార్, తిరుమల లక్ష్మీకాంత్, మేకల నరేష్, లను వారి బృందాన్ని కామారెడ్డి జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ఇందిరమ్మ ప్లాట్లలో గుడికి బడికి కేటాయించిన ప్లాట్లను విచారణ చేసి వెలికి తీయాలని కోరుతూ మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ శనివారం తహసిల్దార్ ముంతాజుద్దేన్, ఎంపీడీవోల మోహిఉద్దీన్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇది కాక గ్రామం లో గ్రామపంచాయతీకి సంబధించిన 10% భూమిని సైతం విచారణ చేసి బయటకు తీయలనీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్రర్, సుభాష్, గంగాధర్, లింగం, సురేష్,గోపీ తదితరులు పాల్గొన్నారు

## పిఎంఏవై సర్వేను త్వరగా పూర్తి చేయాలి

### -ఎంపిఓ మలహరి

**సూర్య,లింగంపేట్**



పిఎంఏవై సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపీఓ మలహరి పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు.శనివారం లింగంపేట మండల కేంద్రంలోని లింగంపల్లి ఖుర్ధు గ్రామంలో వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంఏవై సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని,బిపిఎం శ్రీనివాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు

## పక్కృతి పచ్చదనంలో - పిచ్చుక్షలు

**సూర్య మోపాల్**



పక్కృతి పచ్చదనంలో పిచ్చుకలు, మన ఉరి పరిసరాల్లో కనిపించే సాధారణ పక్షి ఇవి చిన్న పరిమాణం కలిగినవి, సామూహికంగా నివసిస్తాయి. పిచ్చుకలు సహజంగా మానవ నివాసాల దగ్గరగానే ఎక్కువగా ఉంటాయి.పిచ్చుకలు తుమ్మ చెట్టుపైనే ఎక్కువగా గూడు పెట్టుకోవడానికి ఇష్టపడతాయి. తుమ్మ చెట్టు ముల్లులతో ఉండడంతో శత్రు పక్షుల నుండి, పాములనుండి, రక్షణ లభిస్తుంది. దాని కొమ్మలు బలంగా ఉండడం వలన గూడు పెట్టుకుంటాయి.సూర్య కిరణాలనుండి గూడు ఎండ పడకుండా తుమ్మ ఆకులు కావచంగా పని చేస్తాయి.పిచ్చుకలు ఈత, తాటి, కొబ్బరి,వాటినుంచి దారంలాగా చీల్చి వాటితో గూడు తయారు చేసుకుంటాయి.ఈ గూడు సాధారణంగా గోలకరంగా ఉంటాయి, ఒక చిన్న ప్రవేశ ద్వారం ఉంటుంది. గూడు నిర్మించుకొని గుడ్లు పెట్టడానికి ప్లాన్ చేసుకుంటాయి, ఈ గుడులో, గుడ్లు పెట్టడానికి ఒక గది, పిచ్చుక జంట ఉండడానికి ఒక గది, డమ్మీ గది ఉంటాయి. పాములు పిచ్చుకలను, వాటి గుడ్లను తింటానికి వచ్చినప్పుడు డమ్మీ గదిలోకి వెళ్లి, ఎవరు లేరని వెళ్లి పోతుంది. ఇలా శత్రువుల నుండి కాపాడు కుంటాయి. పిచ్చుకలు చిన్న చిన్న కిటకాలను, విత్తనాలను, చెదలు, వీటిని ఆహారంగా తీసుకుంటాయి.ప్రాచీన గ్రామీణ సంస్కృతిలో తుమ్మ చేట్టులో పిచ్చుక గూడు ఉండడం శుభసూసిక మని నమ్మేవారు.ఇల్లు పైన పిచ్చుక గూడు పెట్టిందంటే అదృష్టం వచ్చిందని నమ్మేవారు. పట్టణికారన పెరగడం, తుమ్మ చేట్లు తగ్గడం, అడవులు తగ్గడం,బలుపుల కాంతి, మొబైల్స్ టవర్ సిగ్నల్స్ వల్ల,పిచ్చుకల సంఖ్య గనానియంగా తగ్గి పోతుంది. ఏది ఏమైన వాటి జీవన విధానం మనకు పక్కృతిలో ఎలా కలిసి మెలసి జీవించాలో మనకు తెలియ జెస్తుంది.పిచ్చుకలను ప్రభుత్వం కాపాడాలని పక్షి ప్రేమికులు కోరుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలే మల్లికార్జున్ శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నిజాంసాగర్ మండలానికి మొత్తం 22 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులు వచ్చాయని వాటిని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. నిజాంసాగర్, వడ్డేపల్లి, మల్లూరు, మాగి, వెలగనూరు, నర్సింగ్ రావు పల్లి, అచంపేట్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**ఆర్మూర్ ప్రతినిధి సూర్య**



కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర సందర్భంగా పోలీసులు టిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేయడం సరికాదన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇవ్వడం లేదని, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు, పది లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకం, చేయూత ద్వారా ప్రతినెల 4 వేల పెన్షన్, ఇంటర్నేషనల్ స్కూల్స్ విషయమై ప్రశ్నిస్తామని ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి తదితరులు పాదయాత్రను చేపట్టారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్, ఆర్మూర్ మండలాలలో పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ విషయమై పోలీసులు ఆర్మూర్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నర్మే నవీన్, మాజీ సర్వ సమాజ్ అధ్యక్షుడు గుండేటి మహేష్, మాజీ సర్పంచ్ నరేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు జన్నేపల్లి రంజిత్, నచ్చు చిన్నారెడ్డి, ఇస్సాపల్లి గంగాధర్, అగ్గు క్రాంతి, ధర్మాజీ శ్రీనివాస్, మల్లేష్ తదితరులను పోలీసులు అరెస్ట్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు.

### ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**



బోధన్ శాసనసభ్యులు, మాజీ మంత్రి, పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని హైదరాబాద్ లోని నివాసంలో ఎమ్మెల్యే కు రెంజల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయ కులు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్ ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. దేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డైరెక్టర్ కుర్మే శీను, కాంగ్రెస్ నాయకులు అనిల్, వెంకట్, సాయిగౌడ్,సంజీవ్ లు ఉన్నారు.

## మోదీ ప్రసంగాన్ని వీక్షించిన రైతులు

**సూర్య ..నస్రుల్లాబాద్**



ప్రధాని నరేంద్ర మోదీ శనివారం వారణాసిలో పీఎం కిసాన్ 20వ విడత రైతులకు ఆర్థిక సహాయం నిధులు విడుదల కార్యక్రమాన్ని ఆర్భాటంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి నసురుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్ క్లస్టర్ రైతు వేదికలో ఏఈఓ గ్రీష్మ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు, రైతులు ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం మిర్జాపూర్ క్లస్టర్ కు ఇటీవల బదిలీపై వచ్చిన ఏఈఓ గ్రీష్మను బీజేపీ నాయకులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, సంతోష్, శ్రీనివాస్, అరిగె నారాయణ, గొడిసెల యాదగిరి గౌడ్, కంది పెద్ద మల్లేష్, ఉల్లెంగ గోపి, ఉల్లెంగ పర్వయ్య, బల్వీర్ సింగ్, సాయిలు, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల అందజేత

**సూర్య పిట్లం**



పిట్లం మండలంలోని తిమ్మానగర్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంబిగ హన్మాండ్లు చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. నిరు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సూరత్ రెడ్డి, బంజారా మండల అధ్యక్షుడు రాజు, పండరి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య- నవీపేట్:**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం నాళేశ్వర్ వాగు నుండి కొంత మంది అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పక్క సమాచారం మేరకు నాళేశ్వర్ వాగులోకి వెళ్లి ఇసుక తరలిస్తున్న వారిని విచారించగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- సస్పెక్ట్ యొక్క ప్రతి కదలికలపై నిఘ ఉంచాలి - నేరాల తగ్గుదలకు పెట్రోలింగు విజిబుల్ పోలీసింగ్ పెంచాలి
- బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి
- రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి
- అన్ని ప్రార్థన స్థలాలలో, దేవాలయం, బ్యాంకులో సీసీ కెమెరాలు తప్పనిసరి
- ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లోనీ చిల్డ్రన్ పార్క్ ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర

**సూర్య,ఎల్లారెడ్డి**

నేరాల అదుపులకు పటిష్టమైన చర్యలు చేపడుతూ గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని కామారెడ్డి జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పోలీస్టేషన్ ను " వార్షిక తనిఖీలలో " భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది తో మాట్లాడారు సిబ్బంది అన్ని విషయాల గురించి తెలియజేశారు. ఎస్పీ ఎస్ఐ సిఐ డిఎస్పి గార్లకు తెలియజేసిన విషయాలు సిబ్బందికి అందరికి తెలిశాయా లేదా అని పరిశీలించినారు. అనతరం పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

పోలీస్ స్టేషన్లోని చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన ఎస్పీ రాజేష్ చంద్ర





ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ ని ప్రారంభించారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ ని అడిగి తెలుసుకున్నారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరిత గతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగు న్యాయం చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్ తనకు కేటాయించిన గ్రామాన్ని తరచూ సందర్శించి, గ్రామ పరిస్థితులపై పూర్తి సమాచారం సేకరించాలి, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, నేరాల నివారణకు చురుగ్గా పని చేయాలని సూచించారు. పోలీస్టేషన్ రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. మాచపూర్ గ్రామంలో సిసి కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచాపూర్ (పెద్దారెడ్డి గ్రామంలో 12 కమ్యూనిటీ సీసీ కెమెరాలు)ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ స్వయంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి సుంకరి. శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా చైతన్యం 83వ వారంలో దేవునిపల్లి

**సూర్య,ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని,10 వార్డ్ లో నాలుగో వార్డు పరిధిలోనీ దేవునిపల్లి గ్రామంలో 83వ వారంలోకి అడుగుపెట్టిన హనుమాన్ చాలీసా పారాయణం, భక్తిశ్రద్ధలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న దేవునిపల్లి గ్రామం, ఎల్లారెడ్డి పట్టణానికి అద్దం పట్టేలా, నాలుగో వార్డు పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో కొనసాగుతున్న హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం ఇప్పుడు 83వ వారంలోకి అడుగుపెట్టింది. గ్రామస్తుల విశ్వాసం, భక్తి, శ్రద్ధలతో ఈ ఆధ్యాత్మిక యజ్ఞం పదే పదే హనుమంతుని మహిమను ప్రపంచానికి చాటుతోంది. ఈ భక్తిసంస్కృతిని మరింత విస్తృతంగా పంచేందుకు, శ్రావణ మాసం శుభపర్వదినాన్ని పురస్కరించుకుని, జూలై 25వ తేదీ నుండి ఆగస్టు 23వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 7:30 గంటలకు, దేవునిపల్లి హనుమాన్ మందిరం వద్ద ప్రత్యేకంగా ప్రతిరోజు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు భజన కార్యక్రమాలు నిర్వహించబడుతుందనీ దేవునిపల్లి హనుమాన్ భక్త బృందం తెలియజేశారు. హిందూ ధర్మాన్ని, సంస్కృతిని ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం ఓ వెలుగు రేకెగా నిలుస్తోంది. హనుమంతుని నామస్మరణతో గాలిలో మారిన శక్తిప్రమాణం, భక్తులకు ఆధ్యాత్మిక నిండుదనాన్ని ప్రసాదిస్తోంది. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామస్తులు ఇందులో పాల్గొంటూ హిందుత్వం పట్ల తమ భక్తినిబద్ధతను ప్రకటిస్తున్నారు. హనుమంతుడి చరిత్ర కాదు... శక్తి..! చాలీసా పారాయణం భక్తి కాదు... సాధన..! అనే భావంతో ఈ సామూహిక పారాయణం నిత్యం ధ్యాననాదంగా మారుతోంది. చుట్టుపక్కల గ్రామాల వారు అందరూ హనుమాన్ భక్తులు ఆహ్వానితులే అని ఈ శ్రద్ధాన్విత కార్యక్రమంలో పాల్గొని ధార్మికతను బలోపేతం చేయండిలో పాల్గొనీ అని దేవునిపల్లి భక్త బృందం పిలుపునిచ్చారు.

## మొక్కలు పీకిన 7 కుటుంబాలపై కేసు

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలం షేర్ శంకర్ తండాలో నాటిన 218 మొక్కలను జోగురాంగుట్టకు చెందిన 7 కుటుం బాలు పీకేశాయి. ప్రభుత్వం వన మహోత్సవం కింద నాటిన మొక్కలను తొలగించి అధికారులను బెదిరించారు.

## నిందితుడి పై పోక్సోకేసు నమోదు చేయాలి

- ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంతని సామ్యేల్ మాదిగ

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన నల్లజేరు జ్యోతిని ప్రేమ పేరుతో మోసం చేసిన అదే గ్రామానికి చెందిన నర్రా సాయిలు అనే నాయకున్ని వెంటనే అరెస్ట్ చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీయస్) కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంతని సామ్యేల్ డిమాండ్ చేశారు. బీర్కూర్ మండల కేంద్రంలోని నల్లజేరు జ్యోతి ఇంటికి శనివారం వెళ్లి ఆమెకు తమ మద్దత్తును తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నల్లజేరు జ్యోతిని తెలిసీ తెలియని వయసులో పదహారు ఏళ్ల వయసులో ప్రేమ పేరుతో మోసం చేసి, పదహారు ఏళ్ల తరువాత ఒక బాబు ఉండగా వదిలించుకోవాలని చూస్తున్న ఆ మూర్ఖుడిని వదిలేది లేదన్నారు. బాధితురాలు జ్యోతిని కులం పేరుతో దూశించి పది రోజులైనా వారిపై తీసుకోకపోవడం అన్యాయమని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన నలుగురిని వెంటనే అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించాలని అయన డిమాండ్ చేశారు. జ్యోతికి న్యాయం జరిగే వరకు ఎంఆర్పీయస్ ఆమెకు అండగా ఉండి, పోరాటం చేస్తుందని అయన పేర్కొన్నారు. నర్రా సాయిలుపై కేవలం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, గృహ హింస కేసు మాత్రమే నమోదయ్యాయని, అదనంగా ఫోక్సో కేసు, హత్యాయత్నం కేసులు సైతం నమోదు చేయాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయస్ నాయకులు పెద్దారం గంగారాం, మెక్క శివరాజ్, బొజ్జ సాయిలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో పాల్గొన్న నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



సంగారెడ్డి జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గంలొ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల నేతృత్వంలో కొనసాగిన కాంగ్రెస్ జనహిత పాదయాత్ర కార్యక్రమంలొ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ శనివారం పాల్గొన్నారు. ఈ యాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని ఆయన అన్నారు. యాత్ర లో పాల్గొని శ్రమదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది అన్నారు.

## కార్మికుల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలి

**సూర్య- బాన్సువాడ రూరల్**




మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు డిమాండ్ చేశారు. శనివారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన పథకం వర్కర్లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా దుబాస్ రాములు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులు మొత్తం కార్మికులకు చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. పది వేలు గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల హామీలు ఇచ్చి ఇప్పుడు మాట తప్పారని ఎద్దేవా చేశారు. శిథిలావస్థలో ఉన్న వంటశాలలను నిర్మించాలని, వంట పాత్రలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బాన్సువాడ డివిజన్ సెక్రెటరీ శంకర్, అంజవ్వ, సుజాత, నాగమణి, లక్ష్మి, నజిమాబి, చియా బేగం, సోఫియా బేగం, మంద శంకర్. సాయిలు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన విద్యుత్ అధికారులు

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామంలోని SS-26/100?kVA విద్యుత్ పంపిణీ కేంద్రంలో శనివారం "పొలం బాట" కార్యక్రమంలో రైతులకు విద్యుత్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో విద్యుత్‌శాఖ ఉద్యోగులు, గ్రామ రైతులు భాగస్వామ్యం అయ్యారు. ప్రత్యేకంగా విద్యుత్ పొదుపు విధానాలు, అదనపు లోడు వలన జరిగే ప్రమాదాలపై వివరించబడినది. అదనపు లోడ్ నివారణ, సురక్షిత విద్యుత్ ఉపకరణాల వినియోగం, ట్రాన్స్ఫార్మర్‌పై భారం తగ్గించుకోవడం వంటి అంశాలు హస్తగతంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పిక్కయ్యే విద్యుత్ ఖర్చు తగ్గించడమే లక్ష్యంగా సాగింది.

## అమ్రాద్ లో చైన్ స్నాచింగ్..పోలీసులకు పిర్యాదు

**సూర్య మాక్లూర్**

మండలంలోని అమ్రాద్ గ్రామంలో చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మహిళలు రోజు మాదిరిగానే వాకింగ్ వెళ్తుండగా ఒడ్యాట్ పల్లి గ్రామం వైపు నుండి ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తు తెలియని దుండగుడు శృతిక అనే మహిళ మెడలోంచి 2.5 తులాల బంగారు గొలుసును లాక్కెళ్ళడం జరిగింది. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## సిద్ధార్థ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రం లోని స్థానిక సిద్ధార్థ విద్యాలయంలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 6 నుండి 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు వారి వారి తల్లిదండ్రుల సహకారంతో 60 రకాల పలు వంట కాలు చేసి పాఠశాల ఆవరణలో ప్రత్యేక ప్రదర్శన చేసి వంటకాల తయారీ విధానం, వాటిలో ఉండే పోషకాల గురించి వివరించారు. జంకు ఫుడ్ వల్ల కలిగే దుష్పలితాల గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. విద్యార్థులు తయా రుచేసిన వంటకాలను పలువురు అధికారులు,రాజకీయ పార్టీల నాయకులు తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరె స్పాండంట్ బండి సుధాకర్, ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ ఉపాధ్యాయులు మోహన్ గౌడ్,రవి,బాబు,వాసంతి, కల్పన, భాస్కర్, సర్దార్, శైలజ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలో శని వారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతన రేషన్ కార్డులకు సంబంధించి లబ్ధిదారులకు అందించేందుకు వచ్చిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎమ్మార్వో సునీత పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాలు అందించాలని చెప్పడంతో ఎమ్మార్వో వద్ద సరైన పత్రాలు లేక రెవెన్యూ సిబ్బందిపై ఆధారపడడంతో ప్రభుత్వ సలహాదారు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు పెట్టి ప్రజల కోసం సంక్షేమ పథకాలు చేపడుతుంటే, ప్రజలకు వివరించాల్సిన అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ప్రజలకు జవాబు దారిగా పనిచేయా లని సూచించారు. అనంతరం లబ్ధిదారుల వివరాలను డిప్యూటీ ఎమ్మార్వో రోజారెడ్డి అందించడంతో రేషన్ కార్డుల పంపిణీ చేశారు.